TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 188 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ సోమవారం.02.02.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## ముగిసిన కేసీఆర్ సిట్ విచారణ




హైదరాబాద్:అమృత్ తెలంగాణ: ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సిట్ విచారణ ముగిసింది. హైదరాబాద్ లోని నందినగర్ లో ఉన్న నివాసంలో రెండవ అంతస్తులోని ఓ గదిలో ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు సిట్ విచారణ ప్రారంభమవ్వగా.. నాలుగు గంటల 50 నిమిషాలపాటు సిట్ అధికారులు కేసీఆర్ ను విచారించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటి వరకూ సిట్ అధికారులు సేకరించిన ఆధారాలను కేసీఆర్ ముందు ఉంచి విచారించినట్లు తెలుస్తోంది. ఫోన్ ట్యాపింగ్ వెనుక ఉన్న ఆ పెద్దాయన మీరేనా? అని సిట్ అధికారులు కేసీఆర్ ను ప్రశ్నించినట్లు సమాచారం. అయితే పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## కాషాయం జండా ఎగిరితేనే సమస్యలు పరిష్కారం అవుతాయి...

## ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పాయల్...

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డుల్లో బీజేపీ అభ్యర్థులు గెలిచి, మున్సిపల్ కార్యాలయం పై కాషాయం జెండా ఎగిరితేనే ఆదిలాబాద్ పట్టణంలోని అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శాంతినగర్ లోని పలు వార్డుల్లో ఆయన పాల్గొని ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో యువకులు ఎమ్మెల్యే సమక్షంలో బీజేపీ లో చేరారు. ముఖ్యంగా కరోనా సమయంలో ప్రజలు ప్రాణాలు కోల్పోతుంటే ప్రధాని మోదీ, బీజేపీ ప్రభుత్వం ప్రజలకు ఎన్నో సేవలు అందించిందని గుర్తు చేశారు. బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యే గెలిస్తేనే పట్టణంలో ఎన్నో ఏళ్లుగా పేరుకుపోయిన ట్రాఫిక్ సమస్య, రైల్వే అండర్, ఓవర్ బ్రిడ్జ్, పశు వధశాల సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. ఇప్పుడు మునిసిపాలిటీ పై బీజేపీ జెండా ఎగరవేస్తే పట్టణంలోని మిగతా సమస్యలు సైతం పరిష్కరించుకోవచ్చు అని పిలుపునిచ్చారు. ఈ ప్రచారంలో ఆయా వార్డుల బీజేపీ అభ్యర్థులు, నాయకులు, స్థానికులు పాల్గొన్నారు


బిజెపి పార్టీలోకి ఆహ్వానిస్తున్న శాసనసభ్యులు పాయల్ శంకర్




## కాంగ్రెస్ తోనే మహిళా సాధికారత

అశ్వారావుపేట అమృత్ తెలంగాణ: కాంగ్రెస్ తోనే మహిళా సాధికారత సాధ్యం అని దీనికి మంచి ఉదాహరణ నాడు ఇందిరాగాంధీ, సోనియా గాంధీ,నేడు నాతో పాటు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క, ప్రస్తుతం ఇటీవల జరిగిన స్థానిక సంస్థల లో మహిళా రిజర్వేషన్ లకు ప్రాధాన్యత, ప్రస్తుతం మున్సిపల్ సీట్లు కేటాయింపు లోనూ మహిళలు కే పెద్ద పీట వేయడం జరిగిందని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి గా ఆమె అశ్వారావుపేట లో ఆదివారం నిర్వహించిన మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కమ్యూనిస్టు లకు సముచిత స్థానం కల్పిస్తున్నామని,ఈ సంప్రదాయం నాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలం నుంచి కొనసాగుతోంది అని గుర్తు చేసారు.పొత్తు ధర్మాన్ని పాటిస్తూ సీపీఐ (ఎం) కౌన్సిలర్ అభ్యర్థులు ను గెలిపించాలని పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు.

స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ వార్డుల వారీగా ప్రణాళిక ప్రకారం ఎన్నికలు ప్రచారం నిర్వహిస్తున్నారు అని తెలిపారు.ఇదే స్ఫూర్తి తో 22 వార్డు లు విజయం సాధిస్తాం అని తిరిగి విజయోత్సవ సభ కు వస్తానని అన్నారు. నామినేషన్ వేసిన పార్టీ ఆశావాహులు అవసరం అయితే వారి నామినేషన్ లు ఉపసంహరణ చేయాల్సి ఉంటుంది అన్నారు.

మున్సిపాలిటీ ని కైవసం చేసుకుంటాం -- జారె ఆదినారాయణ

ఆరు నూరైనా అశ్వారావుపేట మున్సిపాలిటీ తొలి పాలకవర్గం కాంగ్రెస్ దే నని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆశా భావం వ్యక్తం చేశారు.వార్డుల వారీ



ప్రణాళిక తో ప్రచారం చేస్తున్నాం అని,ఒకటీ అరా వార్డు ల్లో అనుమానం ఉన్నా అధిగమిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

పట్టణ పేదలకు నీడ కల్పించండి -- సీపీఐ (ఎం) జిల్లా నాయకులు చిరంజీవి

మున్సిపాలిటీ అయ్యాక అశ్వారావుపేట పేదలు ఉపాధి హామీ పని కోల్పోయారని,పట్టణ పరిధిలోని పేదలకు అయినా నివాస స్థలాలు ఇచ్చి వారికి నీడ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న,మండల అధ్యక్షుడు తుమ్మ రాంబాబు, యువజన విభాగం రాష్ట్ర నాయకులు జూపల్లి వెంకటరామారావు, సీనియర్ నాయకుడు,6,13 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు జూపల్లి రమేష్ -- శశికళ దంపతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగులకు శుభవార్త చెప్పింది. ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల కోసం రూ. 720 కోట్లు విడుదల చేసింది. జనవరికి సంబంధించిన పెండింగ్ బిల్లుల విడుదలకు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం రూ. 720 కోట్లు విడుదల చేశారు. గత ప్రభుత్వానికి ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బకాయిలకు సంబంధించి ప్రతి నెల రూ.700 కోట్లకు పైగా నిధులు విడుదల చేస్తామని ఉద్యోగ సంఘాలకు ప్రభుత్వం హామీ ఇచ్చింది. గత సంవత్సరం జూన్ నెలాఖరులో రూ.183 కోట్ల రూపాయలు విడుదల చేసింది. ఆ తర్వాత గత సంవత్సరం ఆగస్టు నుంచి ప్రతి నెల కనీసంగా రూ. 700 కోట్ల చొప్పున విడుదల చేస్తూ వస్తోంది. తాజాగా విడుదల చేసిన నిధులలో 2022 నుంచి 2025 ఫిబ్రవరి వరకు సరెండర్ లీవుల ఎన్ క్యాష్ మనేటి పెండింగ్ మొత్తం ఒకేసారి క్లియర్ చేసింది. వీటితో పాటు విడుదలైన బిల్లులో గ్రాట్యుటీ, జిపిఎఫ్, సరెండర్ లీవ్ లు, అడ్వాన్సులు ఉన్నాయి.




## చప్పగా, నిరాశాజనకంగా...

న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: ఈ సంవత్సరం ఐదు రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరగబోతున్న తరుణంలో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2026-27 సంవత్సరపు బడ్జెట్ చప్పగా, నిరాశాజనకంగా సాగింది. స్పష్టమైన రాజకీయ సందేశాన్ని ఇవ్వడంలో అది విఫలమైంది. కనీసం ఎన్నికలు జరగబోతున్న రాష్ట్రాలు, భాగస్వామ్య పక్షాలు పాలిస్తున్న రాష్ట్రాలపై కూడా దృష్టి సారించలేకపోయింది. బడ్జెట్‌పై గంపెడాశలు పెట్టుకున్న మధ్యతరగతి జీవులకు నిరాశే మిగిలింది. చెదురుమదురు ప్రకటనలు కన్పించినప్పటికీ అవి నిర్ణయాత్మక సంకేతాన్ని ఇవ్వలేకపోయాయి. తనకు ఓటుబ్యాంకుగా కొనసాగుతున్న అగ్రవర్ణాలకు కూడా ప్రభుత్వం మొండిచేయే చూపింపింది. గత సంవత్సరం ఇచ్చిన విధంగా ఈసారి ఎలాంటి ఆదాయపన్ను రాయితీలు కల్పించలేదు. గత సంవత్సరపు బడ్జెట్ ప్రసంగంలో నిర్మలమ్మ ఏడు సందర్భాలలో మధ్యతరగతి జీవుల ప్రస్తావన తీసుకొచ్చారు. కానీ ఈసారి ఆ ఊసే లేదు. వేతన జీవుల కోసం ఆమె కేవలం ఒకే ఒక ప్రకటన చేశారు. ఆదాయపన్ను పత్రాలను, నిబంధనలను సరళతరం చేస్తామని, వాటిని త్వరలోనే నోటిఫై చేస్తామని మాత్రం చెప్పారు. సామాన్య ప్రజలు కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆదాయపన్ను రిటర్న్‌లు దాఖలు చేయవచ్చునని తెలిపారు. ఈ ఏడాది అస్సాం, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ, పాండిచ్చేరిలో ఎన్నికలు జరగాల్సి ఉంది. వీటిలో ఒక్క అస్సాంలో మాత్రమే బిజెపి అధికారంలో ఉంది. ఆయా రాష్ట్రాలకు బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి ఎలాంటి ఎన్నికల 'తాయిలాలు' ప్రకటించలేదు. బడ్జెట్‌లో బెంగాల్, పాండిచ్చేరి ప్రస్తావనలే లేవు. అస్సాం గురించి ఒకసారి, తమిళనాడు, కేరళ గురించి రెండేసి సార్లు మాత్రం మాట్లాడారు. ఇది గత ఏడాది వ్యవహరించిన తీరుకు పూర్తి భిన్నంగా ఉంది. గత ఏడాది ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బీహార్ ప్రస్తావనను ఏకంగా ఆరుసార్లు తీసుకొచ్చారు.



ఆ రాష్ట్రంలో అప్పటికి ఎన్నికలు జరగాల్సి ఉంది. ఇప్పుడు అక్కడ ఎన్నికలు ముగిసి ఎన్‌డిఎ విజయం సాధించింది. అయినా ఈ బడ్జెట్‌లో బీహార్ పేరు ఒక్కసారైనా తలవలేదు. ఎన్‌డిఎలో కీలక భాగస్వామిగా ఉన్న తెలుగుదేశం అధికారంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ పేరును రెండుసార్లు ప్రస్తావన చేశారు.

ఎన్నికలు జరిగే రాష్ట్రాలను బడ్జెట్ ప్రసంగం నామమాత్రంగా ప్రస్తావించినప్పటికీ అందులో స్పష్టమైన, కీలకమైన హామీలేవీ లేవు. కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ లేదా అస్సాం రాష్ట్రాలకు బడ్జెట్‌లో ప్రత్యక్ష ఆర్థిక కేటాయింపులేవీ జరపలేదు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చి, జాతిపితను విస్మరించడంపై విమర్శలు చెలరేగడంతో ఖాదీ, చేనేత, హస్తకళల బలోపేతానికి మహాత్మాగాంధీ గ్రామ్ స్వరాజ్ పథకాన్ని తీసుకొస్తామని నిర్మలమ్మ ప్రకటించారు.



# బీఆర్ఎస్ నాయకుల నిరసన

## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను అక్రమ కేసుల్లో ఇరికించాలని చూస్తున్న కాంగ్రెస్.......

## తెలంగాణ తెచ్చిన నాయకున్ని ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదు మండల కన్వీనర్ సుధన్.......





నర్సాపూర్ జి రహదారిపై నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

నిర్మల్ జిల్లా నర్సాపూర్ (జి) ఫిబ్రవరి 1 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండల కేంద్రంలో బిఆర్ఎస్ కార్యకర్తలు భారీ నిరసన చేపట్టారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా కేసులు నమోదు చేసిందని ఆరోపిస్తూ, జాతీయ రహదారి 61 పై పార్టీ నాయకులు, కార్యకర్తలు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే ప్రభుత్వం ఇటువంటి అక్రమ కేసులు పెడుతోందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రాస్తారోకో కారణంగా జాతీయ రహదారిపై వాహనాలు నిలిచిపోయి రాకపోకలకు అంతరాయం కలిగింది. వెంటనే ఈ అక్రమ కేసులను ఎత్తివేయాలని, లేనిపక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో మండల కన్వీనర్ సుదన్, మండల నాయకులు దీక్షిత్ పటేల్, కుస్లి ఉపసర్పంచ్ రాజు, నీలకంతం, కడుగొల్ల సంతోష్, దత్తాద్రి పటేల్, నాగరాజు, బర్కుంట రాము, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# బిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు

## వారి తో పాటు కూర్చొని సమస్యలు అడిగి తేలుసుకున్న జోగు రామన్న



పార్టీ కండోవా వేసిన ఆహ్వానిస్తున్న మాజీ మంత్రి జోగు రామన్న



ప్రజలకు నమస్కారం చేస్తున్న మాజీ మంత్రి జోగు రామన్న

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : వార్డు ప్రజలకు ప్రతి సంక్షేమలను అందించడం వార్డు కౌన్సిలర్ చేతిలోనే ఉంటుందని ఎలాంటి ప్రలోభాలకు గురికావద్దని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు.. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఆదిలాబాద్ పట్టణంలోని హనుమాన్ నగర్ లో ఏర్పాటు చేసిన బి ఆర్ఎస్ పార్టీ చేరికల కార్యక్రమంలో జడ్పీ రాథోడ్ జనార్ధన్ తో పాటు మాజీ మంత్రి జోగు రామన్న ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. కాలనీ వాసులు మంగళ హారతులతో ఘనస్వాగతం పలికి శాలువా సత్కరించే బొక్కేను అందించి ఘనంగా సత్కరించారు.. అనంతరం 300 మంది కి పార్టీ లో చేరగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి అభినందనలు తెలిపారు. చేరికల అనంతరం వారితో కలిసి కూర్చొని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బి ఆర్ఎస్ పార్టీ తరపున పోటీలో ఉన్న వ్యక్తి ఎవరైనా, కలిసికట్టుగా పనిచేసి ఘనవిజయాన్ని అందించాలని సూచించారు.

# కేసీఆర్ గారిపై రాజకీయ వేధింపులకు నిరసనగా మెట్పల్లిలో బిఆర్ఎస్ శ్రేణుల భారీ బైక్ ర్యాలీ







మెట్ పల్లి అమృత్ తెలంగాణ ఫిబ్రవరి01: మాజీ ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ను సిట్ విచారణకు పిలవడం ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న రాజకీయ కక్ష సాధింపు చర్య అని జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిరసనగా ఈరోజు మెట్పల్లి పట్టణంలో బిఆర్ఎస్ శ్రేణులు భారీ బైక్ ర్యాలీని నిర్వహించాయి. ఈ సందర్భంగా విద్యాసాగర్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి,దశాబ్ద కాలం పాటు అభివృద్ధి పథంలో నడిపించిన మహోన్నత నాయకుడిపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురిచేయాలని చూడటం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి మరియు ప్రజల దృష్టిని మళ్లించడానికే ఇటువంటి కుట్రలకు తెరలేపిందని ఆయన విమర్శించారు. తెలంగాణ ప్రజల గుండెల్లో ఉన్న కేసీఆర్ ను ఇబ్బంది పెట్టాలని చూస్తే బిఆర్ఎస్ శ్రేణులు చూస్తూ ఊరుకోబోవని, ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలపై పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. మెట్పల్లి పట్టణ ప్రధాన వీధుల గుండా సాగిన ఈ నిరసన ర్యాలీలో భారీ సంఖ్యలో పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# కెసిఆర్ పై కక్ష సాధింపు తగదు





అమృత్ తెలంగాణ ఫిబ్రవరి 1 మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామంలో మాజీ సీఎం కేసీఆర్ పై రాజకీయ వేధింపులకు నిరసనగా బిఆర్ఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. మాజీ ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును సిట్ విచారణకు పిలవడం ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న రాజకీయ కక్ష సాధింపు చర్య అని బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచులు వనతడుపుల నాగరాజు,మిట్టపెల్లి మోహన్ రెడ్డిలు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిరసనగా గ్రామపంచాయతీ ముందు కొత్త బస్టాండ్ వద్ద మెయిన్ రోడ్డు రోడ్డుపై కాంగ్రెస్ ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు.తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి,దశాబ్ద కాలం పాటు అభివృద్ధి పథంలో నడిపించిన మహోన్నత నాయకుడిపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురిచేయాలని చూడటం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి మరియు ప్రజల దృష్టిని మళ్లించడానికే ఇటువంటి కుట్రలకు తెరలేపిందని వారు విమర్శించారు. తెలంగాణ ప్రజల గుండెల్లో ఉన్న మాజీ సీఎం కేసీఆర్ ను ఇబ్బంది పెట్టాలని చూస్తే బిఆర్ఎస్ శ్రేణులు చూస్తూ ఊరుకోబోరని, ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలపై పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు జెల్ల ప్రసాద్ మాజీ అధ్యక్షులు మోకు ప్రవీణ్ రెడ్డి,దులూరి సుధాకర్ రెడ్డి, గడికొప్పుల దేవేందర్,గాండ్ల బక్కన్న, దండవేణి నర్సయ్య, ఎదులాపురం ప్రసాద్,ఖాసీం ప్రశాంత్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి.రమేష్,సాయన్న, లింగన్న టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గొల్లమాడలో ఘనంగా బోనాల జాతర

## బోనాలతో పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు.....



బోనాలతో చిన్నారులు



గొల్లమాడలో బోనాలతో బయలుదేరిన మహిళలు




బోనాల పండుగలో పెద్ద ఎత్తున పాల్గొన్నా గొల్లమడ గ్రామస్తులు

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి ఫిబ్రవరి 1 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని గొల్లమాడ గ్రామంలో 21వ వార్షికోత్సవ సందర్భంగా బోనాల జాతరను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఇంటింటా బోనాలతో డీజే మరియు డబ్బు చప్పులతో గ్రామం లోని ప్రధాన వీధుల గుండా బోనాల ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి సమర్పించారు. ఏడుగురు అక్కచెల్లెళ్ల అమ్మవార్ల తమ్ముడైన పోతురాజుకు ప్రత్యేక పూజలు చేశారు.గ్రామ మహాలక్ష్మి అమ్మవారు కోరిన కోర్కెలు తీర్చే సత్యమైన తల్లిగా, వరాలు ఇచ్చే తల్లిగా, చెరగని,తరగని చిరు మందహాసంతో భక్తుల కోరికలను తీరుస్తూ కొంగుబంగారంగా విరాజిల్లుతుంది. వేద పండితుల చేత యజ్ఞాలు జరిపించగా, నవభారత్, వేదవ్యాస పాఠశాల విద్యార్థులు అమ్మవారి అవతారాలను ప్రదర్శించగా, పిల్లలు బోనాలు ఎత్తుకొని చేతిలో వేపకొమ్మలను పట్టుకొని పిల్లలు చేసిన నృత్యాలు అబ్బుర పరిచారు. అబ్బాయిలు పోతురాజుల వేషధారణతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వసంత-లస్మయ్య, ఉప సర్పంచ్ బట్టి భూమన్న, నాకిడి రమేష్, నాకిడి నవీన్, కత్తూరు లక్ష్మణ్, పాపేన్ రాజేశ్వర్, ఆలయ కమిటీ సభ్యులు,వార్డ్ మెంబర్లు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులు పకడ్బందీగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ రాజార్షి షా

## బట్టి సవర్గాం చెక్‌పోస్ట్ ఆకస్మిక తనిఖీ



చెక్ పోస్ట్ వద్ద పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ రాజార్షి షా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల విధులను అధికారులు అత్యంత అప్రమత్తంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా ఆదేశించారు. ఆదివారం సాయంత్రం బట్టి సవర్గాం సమీపంలోని చెక్‌పోస్ట్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల నియమావళి అమలులో భాగంగా చెక్‌పోస్టుల పనితీరు కీలకమని, ఎలాంటి అలసత్వానికి తావులేకుండా విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. చెక్‌పోస్ట్ వద్ద విధుల్లో ఉన్న సిబ్బంది పనితీరును కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. వాహనాల తనిఖీలు ఎలా నిర్వహిస్తున్నారో ప్రత్యక్షంగా గమనించారు. రాకపోకల రిజిస్టర్లు, సీజ్ రికార్డులు, వీడియో గ్రాఫీ నమోదులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, అనుమానాస్పదరవాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అక్రమ నగదు, మద్యం, బహుమతులు, ఇతర ప్రలోభాల సరఫరాను అరికట్టడంలో చెక్‌పోస్టుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసే ఏవైనా అక్రమ కార్యకలాపాలు గుర్తిస్తే వెంటనే స్వాధీనం చేసుకుని ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సిబ్బంది 24 గంటల పాటు రోటేషన్ విధానంలో అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, ప్రతి సంఘటనను రికార్డు చేసి నివేదికలను సమయానుకూలంగా పంపించాలని ఆదేశించారు. ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పాక్షికంగా జరిగేలా అందరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ తనిఖీల్లో రెవెన్యూ డిప్యూటీ తహసీల్దార్ మల్లేష్, పోలీస్, ఎక్సైజ్ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గారి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు జరిగాయి.











మెట్ పల్లి అమృత్ తెలంగాణ ఫిబ్రవరి 01: మెట్‌పల్లి పట్టణ 8వ వార్డుకు చెందిన దీవకొండ మానస--విష్ణు వర్ధన్ తమ వార్డు సభ్యులు, అనుచరులతో కలిపి సుమారు 40 మందితో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పార్టీలో చేరిన వారందరికీ పార్టీ కండువా కప్పి హృదయపూర్వకంగా ఆహ్వానించారు.. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలే ప్రజలను ఆకర్షిస్తున్నాయని ఎమ్మెల్యే అన్నారు.. కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజలు తీవ్రంగా నిరాశ చెందుతున్నారని, బీఆర్ఎస్ పార్టీ మాత్రమే మెట్‌పల్లి పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లగలదని స్పష్టం చేశారు.. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించి, మెట్‌పల్లి పట్టణ అభివృద్ధిని మరింత వేగవంతం చేయాలని కార్యకర్తలు, నాయకులు, ప్రజలను కోరారు.. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# నకాష్ సంఘం ఆదిలాబాద్ అధ్యక్ష, కార్యదర్శి ఎన్నిక

ఆదిలాబాద్ అమృత్ తెలంగాణ:పట్టణంలో కుల సంఘ ఎన్నికల సందడి నెలకొంది. నకాష్ సంఘం ఆదిలాబాద్ 2026 సంవత్సరానికి సంబంధించిన ఎన్నికలను ఆదివారం సంఘ భవనంలో నిర్వహించారు. సాధారణ ఎన్నికల వలె సంఘం ఎన్నికలను నిర్వహించి ప్రశాంత వాతావరణంలో పూర్తిచేశారు. ఉదయం ప్రారంభమైన ఎన్నికల ప్రక్రియ సాయంత్రం ఫలితాలతో ముగిసింది. రెండు ప్యానల్ లో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శికి ఎన్నికకు గాను బ్యాలెట్ పేపర్ ద్వారా పోలింగ్ నిర్వహించారు. అధ్యక్ష పదవి కోసం పర్శరౌతు వినోద్ కుమార్, బ్రహ్మరౌతు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి పదవి కోసం గాజర్ల నర్సింగ్ రావు, పర్శరౌతు రాము బరిలో నిలిచారు. హోరాహోరీగా సాగిన పోలింగ్ లో ఓటర్లు ఉత్సాహంగా పాల్గొని తమ నాయకుడికి ఓటు వేస్తూ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో పర్శ రౌతు వినోద్ కుమార్ 102 ఓట్లు పోల్ అయ్యాయి. ప్రత్యర్థి మీద 47 ఓట్ల మెజారిటీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. అలాగే గాజర్ల నర్సింగ్ రావ్ కు 106 ఓట్లు పోల్ కాగా 56 ఓట్ల మెజార్టీతో ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన వీరిని సంఘం ఆధ్వర్యంలోపూలమాలలు వేసి శాలువతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సర్టిఫికెట్ లను అందించారు.కార్యక్రమంలో విలాస్, నవీన్ వర్మ, శ్రీనివాస్, ప్రకాష్, సురేష్ చౌదరి పాల్గొన్నారు.

# తెలంగాణ తొలి ముఖ్యమంత్రికి సిట్ నోటీసులు..

## అప్రజాస్వామికంగా వ్యవహరించారంటు బిఆర్ఎస్ శ్రేణులు..

## కోరుట్ల ఎంఎల్ఏ కల్వకుంట్ల సంజయ్ పిలుపు మేరకు నిరసనలు..









మల్లాపూర్ అమృత్ తెలంగాణ ఫిబ్రవరి 1 మల్లాపూర్ మండలంలో ప్రతి గ్రామంలోప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు వెల్లువెత్తాయి దానికి కారణం సిట్ అధికారులు తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కి ఫోన్ ట్యాపింగ్ కేసులో, అదీ అప్రజాస్వామికంగా నోటీసులు ఇవ్వడంపై ఈ నిరసనలకు దారి తీసింది .ప్రభుత్వానికి వ్యతిరేకంగా రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను తయారు చేసి దహనం చేశారు . మల్లాపూర్ మండల వ్యాప్తంగా జరిగిన ఈకార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఒక్కొక్కరుగా మాట్లాడుతూ ...... ప్రభుత్వ వ్యవస్థ విఫలమైనప్పుడు ఇలాంటి కొత్త ఉద్యమాలు పురుడు పోసుకుంటాయని చరిత్ర మనకు రుజువులు చూపిస్తుంది .దానికి ఉదాహరణలే తెలంగాణ మలిదశ ఉద్యమం, బీసీ ఉద్యమంతో పాటు ,ఇలాంటి కక్ష్య సాధింపు చర్యలవల్ల తలెత్తే ఉద్యమాలు కానీ ఇలా చాలాసార్లు విఫలమైంది కాంగ్రెస్ పార్టీ అని , అమలు కానీ హామీలిచ్చి అధికారంలోకి వచ్చి అవి నెరవేర్చలేక ప్రజల పక్షాన నిలబడి అడుగుతున్న ప్రతిపక్ష నాయకులను ఇబ్బంది పెడుతూ డైవర్షన్ పాలిటిక్స్ డ్రామా ఆడుతున్న ఈ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఖచ్చితంగా తగిన గుణపాఠం చెప్తారని అన్నారు మీ కాంగ్రెస్ నాయకులు చేస్తున్న స్కాంలు బయటపెడుతున్నందుకు బిఆర్ఎస్ నాయకుల మీద అక్రమంగా కేసులు పెట్టడం అప్రజాస్వామికమని పలువురు బిఆర్ఎస్ నాయకులు మాట్లాడారు

# ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ ఉత్తీర్ణత నుండి మినహాయించాలి. -TUTF డిమాండ్



అమృత్ తెలంగాణ: ఏ డిపార్ట్మెంట్ లో లేని విధంగా కేవలం ఉపాధ్యాయులను మాత్రమే టెట్ ఉత్తీర్ణత కావాలని ఆదేశించడం సమంజసం కాదని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (TUTF) రాష్ట్ర అధ్యక్షులు తుమ్మ లచ్చిరాం అన్నారు. TUTF సీనియర్ నాయకులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎస్.రమేష్ రెడ్డి ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులను టెట్ ఉత్తీర్ణత నుండి మినయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆ రకంగా చొరవ తీసుకొని చట్టం చేయాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల పించను డబ్బులు సకాలంలో అందించాలని కోరారు. వారికి రావలసిన బకాయిలు సంవత్సరాలుగా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న పిఆర్సి అమలు చేయకపోవడం శోచనీయమన్నారు. వెంటనే పిఆర్సి నివేదికను తెప్పించుకోవాలని, పెండింగ్లో ఉన్న డిఏలు విడుదల చేయాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు నగదు రహిత వైద్యం కొరకు ఆరోగ్య కారులను అన్ని ఆసుపత్రుల్లో అమలు చేయాలని డిమాండ్ చేశారు. 317 జీవో బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి సేవలను కొనియాడారు. జీవితం యువ ఉపాధ్యాయులకు ఆదర్శనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్.శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి ఎం.జలంధర్ రెడ్డి మండల, జిల్లా, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ముందస్తు అనుమతులు లేకుండా ప్రజా బహిరంగ కార్యక్రమాలు, సభలు, ర్యాలీలు నిషేధం.**

**ఈనెల 28 తారీఖు వరకు నిబంధనలు వర్తిస్తాయి**

**నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవు.**

**ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా ఎస్పీ.**

అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి శాంతి భద్రతల పరిరక్షణ దృశ్య, జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా, జిల్లాలో ఉన్న ప్రశాంత వాతావరణ భంగం కాకుండా, సవ్యంగా కొనసాగించడానికి అదేవిధంగా పట్టణంలో జరగనున్న ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగడానికి ఫిబ్రవరి 1 నుండి 28వ తారీకు వరకు జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. ఈ మేరకు ఆదివారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేస్తూ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ - 1861 అమల్లో ఉన్నందున జిల్లాలో డిఎస్పి లేదా ఆ పై స్థాయి అధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ప్రజా సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమి గుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించరాదని మరియు సన్నాహాలు చేయరాదని తెలిపారు. నిషేధిత ఆయుధాలు, కత్తులు, కర్రలు, దుడ్డు కర్రలు, తుపాకులు, పేలుడు పదార్థాలు, దురుద్దేశంతో నేరాలను ఉసిగొలిపేటువంటి ఆయుధాలు కలిగి ఉండరాదని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది దారి తీసే ప్రజా సమావేశాలు, జన సమూహం లాంటివి పూర్తిగా నిషేధించబడ్డాయని తెలిపారు. అధిక శబ్దం వచ్చే స్పీకర్లు, డీజేలు వంటివి వాటికి అనుమతులు లేవని తెలిపారు. ప్రచార రథాలు, మైకులు, తదితర అధిక శబ్దం




అదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

పరికరాలు నిషేధించబడ్డాయని సూచించారు. చట్ట ప్రకారం జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని సూచించారు. నిషేధంలో ఉన్న నిబంధనలను తప్పనిసరిగా ప్రతి ఒక్కరు పాటించాలని తెలిపారు. ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తుగా దరఖాస్తు చేసుకొని అనుమతులను పొందాలని సూచించారు. నిబంధనలను అతిక్రమించి ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

# ఆపరేషన్ స్మైల్ విజయవంతం.

**సమిష్టి కృషితోనే బాల కార్మికుల వ్యవస్థ జిల్లాలో పూర్తిగా నాశనం.**

**బాలలు బడులకి అంకితం కావాలని జిల్లా పోలీసుల పిలుపుతో ఆపరేషన్ స్మైల్ విజయవంతం**

**జిల్లా లో 85 మంది బాల కార్మికులకు విముక్తి.**

**జిల్లావ్యాప్తంగా 35 కేసుల నమోదు**

**79 బాలురు, 06 బాలికలను రక్షించిన యంత్రాంగం.**

**24 బయటి రాష్ట్రాల బాలబాలికలను రక్షించిన ఆపరేషన్ స్మైల్ బృందం.**

**81 ఐఆర్ రిపోర్ట్ ల నమోదు.**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.**



అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఆపరేషన్ స్మైల్ పేరుతో జనవరి 1 నుండి 31 వరకు నెలరోజుల పాటు నిర్వహించిన కార్యక్రమంలో జిల్లావ్యాప్తంగా 85 మంది బాలలను రక్షించి తల్లిదండ్రులకు మరియు వసతి గృహాలకు చేర్చి బాల కార్మికుల వ్యవస్థను నాశనం చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ఒక పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. అన్ని శాఖల సమన్వయంతో ఆపరేషన్ స్మైల్ ను విజయవంతం చేయడం జరిగిందని తెలిపారు. ఈ ఆపరేషన్ స్మైల్ నందు జిల్లావ్యాప్తంగా 85 మంది పిల్లలను రక్షించినట్టు అందులో 72 మంది పిల్లలను తల్లిదండ్రులకు 13 మంది పిల్లలను వసతి గృహాలకు తరలించి సొంత వారికి అప్పగించినట్లు తెలిపారు. 85 మంది పిల్లలలో 79 మంది బాలురు 06 బాలికలు ఉన్నట్టు తెలిపారు. జిల్లావ్యాప్తంగా 35 కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ఇతర రాష్ట్రాల వారు ఇందులో 24 మంది ఉన్నట్లు తెలిపారు. ఆపరేషన్ స్మైల్ లో భాగంగా జిల్లా వెల్ఫేర్ కమిటీ కార్మిక శాఖ, విద్యాశాఖ, చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, వైద్య శాఖ, మరియు ఎన్జీవోల సహకారంతో జిల్లాలో ఆపరేషన్ స్మైల్ ను విజయవంతం చేసి బాల కార్మికులను గుర్తించి తగు చర్యలను తీసుకోవడం జరిగింది. ముఖ్యంగా రెస్క్యూ చేసిన వారిలో హోటల్లలో, భవన నిర్మాణాలలో, ఇటుక బట్టిలలో పనులలో ఉన్న పిల్లలను గుర్తించి తల్లిదండ్రులకు అందజేసి అవగాహన కల్పించడం జరిగిందని బాలలను బడులకు పంపాలని తెలియజేయడం జరిగిందని తెలిపారు. ఇతర రాష్ట్రాల వారికి విడతలవారీగా వారి సొంత స్థలాలకు చేర్చి తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందని తెలిపారు. చట్ట ప్రకారం నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నెల రోజులపాటు కొనసాగిన ఈ ఆపరేషన్ స్మైల్ తో ఆగకుండా, సంవత్సరం పాటుగా బాల కార్మికులు కనబడినట్లయితే వెంటనే డయల్ 100 ద్వారా తెలియజేయాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

# కేసీఆర్ ను సిట్ విచారణ పేరుతో ఉద్దేశ్య పూర్వకంగా వేధిస్తున్నారు

**నిరసనగా నిర్మల్ మునిసిపల్ లో నిర్వహించిన బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

**పథకాల అమలులో ప్రశ్నిస్తారనే భయంతో దొంగ కేసులు పెడుతున్నారు**

**రేవంత్ రెడ్డి డౌన్ డౌన్**



బైక్ పై శాసనసభ్యులు అనిల్ జాదవ్ పక్కన మాజీ కౌన్సిలర్ రాజేందర్ దృశ్యం

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిట్ విచారణ పేరుతో ఉద్దేశ్య పూర్వకంగా వేధించడాన్ని ఖండించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నేడు నిర్మల్ పట్టణంలో నిరసనగా నిర్వహించిన భారీ బైక్ ర్యాలీలో గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొన్నారు.లి నల్ల బ్యాడ్జీలతో భారీ బైక్ ర్యాలీతో నిరసన తెలిపి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. నిర్మల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి మొదలుకొని భారీ బైక్ ర్యాలీతో ప్రధాన వీధుల్లో, ప్రధాన కూడల్లో మొరయిస్తూ ర్యాలీలు నిర్వహించారు. మీడియాతో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. భారతదేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బ్రిటిష్ పాలన కొనసాగిస్తున్నానన్నారు. ప్రతీ ఊరు వాడల్లో ప్రజలు డప్పులు మోయిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఆట ముగిసిందని ప్రజలు బీఆర్ఎస్ పార్టీని కోరుకుంటున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనను తప్పుదోవ పట్టించడానికే ప్రజల దృష్టిని కేసీఆర్ వైపు మళ్లించారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జి రాంకిషన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మారుగొండ రాము, సీనియర్ కౌన్సిలర్ అయ్యన్న రాజేందర్ తో పాటు తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్ -2026.

# బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు.





నిర్మల్ ఫిబ్రవరి 1 అమృత్ తెలంగాణ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న బడ్జెట్ -2026 ను ప్రజల వరకు చేరవేసేందుకు “కేంద్ర బడ్జెట్ ప్రచార్ అభియాన్ -2026 “కార్యక్రమంలో భాగంగా నిర్మల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో, “బడ్జెట్ -2026” ప్రత్యక్ష ప్రసారాన్ని రాష్ట్ర ఇంచార్జి అభయ్ పాటిల్ గారు, బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు బస్వపురం లక్ష్మీ నర్సయ్యా , మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి , జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ , సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, పుల్లారావు,తో పాటు జిల్లా, మండల, పట్టణ బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు వీక్షించారు.

# బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థుల ప్రకటన.

**మున్సిపల్ లో కాషాయ జెండా ఎగరేసేవిధంగా కృషి చేయాలి......**
**బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.......**



నిర్మల్ జిల్లా ఫిబ్రవరి 1 అమృత్ తెలంగాణ నిర్మల్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను ఖరారు చేసింది. నిర్మల్ పట్టణంలోని 42 వార్డులకు గాను 40 వార్డులకు అభ్యర్థులను జిల్లా ఎన్నికల ఇంచార్జి బస్వపురం లక్ష్మీ నర్సయ్య గారు ప్రకటించారు. మిగతా అభ్యర్థులను సైతం పూర్తి స్థాయిలో ఈ రోజు ప్రకటించనున్నట్లు తెలిపారు. భారతీయ జనతా పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థులు నిర్మల్ మున్సిపాలిటీ పై కాషాయ జెండా ఎగరేసేవిధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు తెలిపారు.

# ఆడెల్లి ఆలయానికి హుండీలు విరాళం..

సారంగాపూర్ : అమృత్ తెలంగాణ: మండలంలోని ప్రసిద్ధి చెందిన ఆడెల్లి శ్రీ మహా పోచమ్మ ఆలయనికి నిర్మల్ పట్టణనికి చెందిన డాక్టర్ చిటికేశి రంజిత సంతోష్ రాజ్ దంపతులు రూ.3 లక్షల 75 వేల విలువగల రెండు పెద్ద హుండీలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా దాత దంపతులను ఆలయ కమిటీ చైర్మెన్ సింగం భోజగౌడ్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రంలో ఆలయ ఈవో భూమయ్య, కాంట్రాక్టర్ లక్కడి జగన్మోహన్ రెడ్డి, ఆలయ సీనియర్ అసిస్టెంట్ రాజేష్,సిబ్బంది పాల్గొన్నారు

# కుంటాల గజ్జలమ్మను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి......




కుంటాల గజలమ్మకు పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి

నిర్మల్ జిల్లా కుంటాల ఫిబ్రవరి 1 అమృత్ తెలంగాణ కుంటాల మండల కేంద్రంలో శ్రీ గజ్జలమ్మ దేవి ఆరవ వార్సికోత్సవ సందర్భంగా దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ముధోల్ తాజా మాజీ ఎమ్మెల్యే జి విట్టల్ రెడ్డి, మాట్లాడుతూ ప్రజలందరూ సుఖశాంతులతో పాడిపంటలతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఆ భగవంతున్ని కోరుకుంటూ భక్తులందరికీ గజ్జలమ్మదేవిఆరవ వార్సికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కుంటాల గ్రామ నాయకులు ప్రజలు ఉన్నారు

# ప్రజావాణి రద్దు జగిత్యాల జిల్లా కలెక్టర్: సత్య ప్రసాద్.



జగిత్యాల అమృత్ తెలంగాణ ఫిబ్రవరి 01: జిల్లా కలెక్టరేట్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలవడంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. కోడ్ ముగిసే వరకు ప్రజల నుంచి వినతుల స్వీకరణ ఉండదని, ఆ తర్వాతే యథావిధిగా కార్యక్రమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ మార్పును జిల్లా ప్రజలు గమనించాలని కోరారు.

# గ్రామ పంచాయతి ల హక్కులను కాలరాస్తున్న కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం- అదిలాబాద్ జిల్లా డా, నరేష్ జాదవ్.

**ఏఐసీసీ, టీపీసీసీ "మన్ రేగా బచావో సంగ్రామ్" ఉద్యమ పిలుపు లో భాగంగా గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించే జాతీయ లిఉపాధి హామీ చట్టాన్ని యాదవిధిగా కొనసాగించాలని డిమాండ్ చేసిన డా నరేష్ జాదవ్**





అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ :గుడి హత్నూర్ మండలం శంబు గూడా సర్పంచ్ శ్రీమతి కాతలె రేఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామస్తుల తో సమావేశం లో భాగంగా బోథ్ నియోజకవర్గం ఇంచార్జి ఆడే గజేందర్ తో కలిసి సమావేశం అయిన డా నరేష్ జాదవ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించాలనే సదుద్దేశం తో గతం లో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం లో మహాత్మా గాంధీ పేరు తొలగించడం అన్యాయం అని, గతం లో ఉపాధి హామీ చట్టం లో 100% నిధులు కేంద్రం భరించేది కాని వీబీ జి రామ్ జి చట్టం ద్వారా కేంద్రం వాటా 60% తగ్గించుకుని రాష్ట్రాల పై 40% భారం వేయడం తో రాష్ట్ర ప్రభుత్వా ల వద్ద నిధుల కొరత ఏర్పడి గ్రామాలలో సీసీ రోడ్లు, నాలాల నిర్మాణ కార్యక్రమాలు ఆగిపోయే అవకాశం ఉందని పనులు ఆగిపోయి గ్రామీణ పేదలకు ఉపాధి లేకుండా పోయే అవకాశం ఉందని ఆయన తెలిపారు . ఈ సందర్భంగా గ్రామస్తులు తమ సమస్య లు డా నరేష్ జాదవ్ కి విన్నవించారు వాటికి డా నరేష్ జాదవ్ సానుకులం గా స్పందిస్తూ గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు, సీసీ రోడ్లు, నాలాలు నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో అయన తో పాటు గుడిహత్నూర్ గ్రామ సర్పంచ్ ఆడే శీల , ఇచ్చోడా మార్కెట్ చైర్మన్ కొమురం సత్యవతి – కోటేష్ ,జిల్లా సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు అసిఫ్ ఖాన్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేష్ , బోథ్ నియోజకవర్గం మైనారిటీ సెల్ ముస్తఫా బోథ్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పోత రెడ్డి , గుడిహత్నూర్ మండలం కాంగ్రెస్ అధ్యక్షులు మల్యాల కరుణాకర్ బోథ్ మాజీ మార్కెట్ చైర్మన్ మల్లెపూల సత్య నారాయణ , అంకత్ రవి, తొడసం దౌలత్ రావు గారు,మాధవ్ ససనే ,చిట్యాల గంగన్న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొ న్నారు

# మెట్ పల్లి 16వ వార్డు కౌన్సిలర్ న్యాత భాజమ్మ నామినేషన్ అంగీకారం



మెట్ పల్లి అమృత్ తెలంగాణ ఫిబ్రవరి 01:మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 16వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి న్యాత భాజమ్మ – పోసన్న దాఖలు చేసిన నామినేషన్ను ఎన్నికల అధికారులు అంగీకరించారు. నాయకురాలి గా కాదు, సేవకురాలి గా ప్రజల మధ్య ఉండి పనిచేస్తానని ఆమె తెలిపారు. 16 వ వార్డు అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని అని ఆమె అన్నారు. 16వ వార్డులో ఉన్నటువంటి ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేస్తూ వార్డ్ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న నాకు 16వ వార్డు కౌన్సిలర్ గా అవకాశం ఇవ్వాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరపున పోటీ చేస్తున్నానని కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె 16వ వార్డు వార్డులో నివాసం ఉంటున్న ప్రతి ఒక్కరిని పేరుపేరునా వేడుకుంటున్నానని 16వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని న్యాత భాజమ్మ– పోషన్న కోరారు

# ఆ హీరో అంటే అమ్మడికి అంత క్రష్.. ఓపెన్ గా చెప్పేసింది



ఒకే ఒక్క పాట.. అందులోని ఒకే ఒక్క ఎక్స్ ప్రెషన్ తో ఇంటర్నెట్ ను షేక్ చేయటమే కాదు.. అశేష భారతానికి సుపరిచితం కావటమే కాదు.. దాదాపు ప్రతిఒక్క వాట్సాప్ గ్రూపుల్లో షేర్ అయిన సంచలన హీరోయిన్ ప్రియా ప్రకాష్ వారియర్. గతంలో మీ అభిమాన నటుడు ఎవరు? అన్న ప్రశ్నను వేస్తే.. సమాధానం చెప్పేందుకు చాలా ఇబ్బంది పడేవారు. ఆచితూచి అన్నట్లు సమాధానం చెప్పేవారు. ఇప్పుడు సీన్ మారింది. మీకు ఇష్టమైన హీరో ఎవరంటే.. తడుముకోకుండా సమాధానం చెప్పేయటమే కాదు.. కొందరు హీరోయిన్లు అయితే ఏకంగా తాము ఇష్టపడే హీరోల పేరు.. క్రష్ ఉన్న హీరో పేరును కూడా చెప్పేస్తున్నారు. తాజాగా అలాంటి పనే చేశారు సంచలన హీరోయిన్ ప్రియా ప్రకాష్ వారియర్. ఒరు ఆధార్ లవ్ అనే మూవీతో పాపులర్ అయిన ఆమె.. మలయాళం.. తెలుగుతో పాటు హిందీ మూవీలు కూడా చేశారు. తాజాగా ఆమె చూపు కోలీవుడ్ మీదకు మళ్లినట్లుగా చెబుతున్నారు. ఇటీవల కాలంలో హీరో ధనుష్ కు సంబంధించిన విషయాల్ని తన ఇన్ స్టా లో షేర్ చేస్తూ.. అందరి అటెన్షన్ ను డ్రా చేస్తోంది. తాజాగా ఒక విలేకరి అడిని ప్రశ్నకు ఆమె సమాధానం ఇవ్వటమే కాదు.. తన ఇన్ స్టాలో ధనుష్ కు సంబంధించిన పోస్టులు ఎందుకు పెడుతున్న విషయానికి జస్టిఫికేషన్ ఇచ్చేలా బదులు ఇవ్వటం గమనార్హం.

# ఆ భయంతోనే ఇంట్లో వెంటనే చెప్పలేదు



టాలీవుడ్ ఇండస్ట్రీలో హీరోయిన్ల కొరత చాలా ఎక్కువగా ఉంది. అందులోనూ తెలుగమ్మాయిల కొరత అయితే ఇంకా ఎక్కువగా ఉంది టాలీవుడ్ ఇండస్ట్రీలో హీరోయిన్ల కొరత చాలా ఎక్కువగా ఉంది. అందులోనూ తెలుగమ్మాయిల కొరత అయితే ఇంకా ఎక్కువగా ఉంది.కెరీర్ ఆరంభంలో షార్ట్ ఫిల్మ్స్ లో నటించిన ప్రియాంక జవాల్కర్ తర్వాత సినీ ఇండస్ట్రీలోకి వచ్చి మెల్లిగా హీరోయిన్ గా మారింది. విజయ్ దేవరకొండ హీరోగా నటించిన ట్యాక్సీ వాలా సినిమాతో ప్రియాంక హీరోయిన్ గా మారిన విషయం తెలిసిందే.ఆ తర్వాత కిరణ్ అబ్బవరంహీరోగా వచ్చిన కల్యాణ మండపంతో మరో హిట్ ను అందుకున్న ప్రియాంక రీసెంట్ గానే మ్యాడ్ స్క్వేర్ సినిమాలో ఓ కీలక పాత్ర చేసింది. మ్యాడ్ స్క్వేర్ సక్సెస్ అయినందుకు తన ఆనందాన్ని షేర్ చేసుకుంటూ మీడియాతో మాట్లాడిన ప్రియాంక తను చేసిన మొదటి సినిమా గురించి పలు ఇంట్రెస్టింగ్ విషయాలను వెల్లడించింది. చదువు అయిపోయిన తర్వాత నుంచే ప్రియాంక షార్ట్ ఫిల్మ్స్ చేస్తూ ఏదైనా సినిమా ఛాన్స్ వస్తుందేమోనని ట్రై చేస్తూనే ఉంది. ఇంట్లో వాళ్లకు ఆ విషయం తెలిసి కూడా తనకు నచ్చింది చేసుకుంటుందిలే అని ఏమనకుండా వదిలేశారు.

# బాప్ రే.. బీచ్ ని మరిగించిన నోరా వైరస్



డ్యాన్సింగ్ క్వీన్ నోరా ఫతేహి గురించి పరిచయం అవసరం లేదు. సోషల్ మీడియాలో ఇతర నాయికలతో పోలిస్తే చాలా స్పీడ్ గా ఉంటుంది. తరచుగా తన అందమైన ఫోటోలు వీడియోలతో నెటిజనులకు కావాల్సిన ట్రీటిస్తూనే ఉంది. ఇటీవల నోరా తన ఇన్ స్టాగ్రామ్ హ్యాండిల్ లో తన డ్యాన్స్ వీడియోను షేర్ చేసింది. ఈ వీడియోలో నోరా ఒక బీచ్ లో తన గై గ్యాంగ్ తో కలిసి హీటెక్కించే బీట్ కి డ్యాన్స్ చేస్తూ కనిపించింది. మనోహరి ఎప్పటిలాగే అందంగా కనిపించింది. నోరా ఫతేహి చిస్ బ్రౌన్ లేటెస్ట్ సాంగ్ 'కాల్ మి ఎవ్రీ డే ఇన్ మారిషస్..' కి డ్యాన్స్ చేస్తున్న వీడియోను పోస్ట్ చేసింది. ఆమె స్నేహితులు రజిత్ దేవ్ – మేకప్ ఆర్టిస్ట్ మార్స్ పెడ్రోజో కూడా చేరారు. నోరా బీచ్ లోని ట్రాక్ కోసం తన సాధారణ శైలిలో డ్యాన్స్ చేస్తూ కనిపిస్తుంది. ఆకట్టుకునే ఈ డ్యాన్స్ వీడియోకి 'వైబింగ్ ప్రతిరోజూ కాల్ చేయండి'అని క్యాప్షన్ ని ఇచ్చింది.. వీడియోలో నోరా పింక్ బీచ్ బ్రా– డెనిమ్ మినీ షార్ట్లను ధరించి కనిపించింది. తన పోస్ట్ ను సోషల్ మీడియాలో షేర్ చేయగానే చాలా మంది గుండె –ఫైర్ ఎమోజీలను షేర్ చేసారు. అందాల నోరా డ్యాన్స్ స్కిల్స్ గురించి పరిచయం అవసరం లేదు. ఆమె ఎక్కడైనా డ్రమ్స్ రోల్ విన్నా.. పాప్ బీట్ విన్నా వెంటనే నాగిని నృత్యంతో వెస్ట్రన్ స్టైల్ డ్యాన్స్ లతో కట్టి పడేస్తుంది. బీచ్ లో నోరా ఫతేహి డ్యాన్సులకు వీక్షకులు కూడా జాయినయ్యేంత స్ఫూర్తిని నింపిందని చెప్పాలి. ఇంతకీ ఇది ఏ బీచ్ అంటే? థాయ్లాండ్ లోని ఉష్ణమండల బీచ్ ఇది నోరా ఎల్లపుడూ బీచ్ గాలిలో డ్యాన్స్ చేయడాన్ని చాలా సీరియస్గా తీసుకుంటుందని మనకు తెలుసు. గత సంవత్సరం నోరా ఫతేహి 'వన్ డ్యాన్స్' ఛాలెంజ్ని స్వీకరించినప్పుడు ఇంటర్నెట్ లో యువతరం తమవైన డ్యాన్స్ కదలికలతో విపరీతంగా స్పందించారు. కానీ ఇప్పుడు అందరూ పింక్ బ్యాండో బికినీ– షార్ట్ లలో నోరాతో పోటీపడాలనుకోవడం ఖాయం. డెనిమ్ షార్ట్– పింక్ బ్యాండ్యూ బికినీ సెట్ లో నోరా చాలా స్పెషల్ గా ఉందని అభిమానులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ బ్యూటీ ప్రస్తుతం డ్యాన్స్ రియాలిటీ షోల జడ్జిగా .. ఐటమ్ భామగా భారీగానే ఆర్జిస్తోంది. విదేశీ ఈవెంట్లు... ఫ్యాషన్ ఈవెంట్లు ...ఇతర ప్రకటనల ద్వారాను ఆదాయాన్ని గణనీయంగా పెంచుకుంది.




# ఓపెన్ బాత్ రూంలోని బాత్ టబ్ లో ముద్దుగుమ్మ అందాల విన్యాసాలు



విశ్వక్సేన్ హీరోగా నటించిన అశోక వనంలో అర్జున కళ్యాణం సినిమాలో హీరోయిన్ గా నటించిన రుక్సార్ ధిల్లాన్ మంచి గుర్తింపును దక్కించుకున్న విషయం తెలిసిందే. ఈ అమ్మడు మొదటి సినిమాతోనే నటిగా పాపులారిటీని సొంతం చేసుకున్నప్పటికీ ఆశించిన స్థాయిలో ఆఫర్స్ దక్కించుకోలేక పోతుంది. దాంతో సోషల్ మీడియాలో సాధ్యమైనంత వరకు ఎక్కువ శాతం మంది దృష్టిని ఆకర్షించాలి అనుకుందో ఏమో కానీ ఇలా అందాల ఆరబోతకు సిద్ధమయింది. గత కొన్నాళ్లుగా ఈ అమ్మడు ఇంస్టాగ్రామ్ లో రెగ్యులర్ గా ఇలాంటి హాట్ ఫోటో షూట్స్ ని ఇస్తుంది. తాజాగా ఓపెన్ బాత్రూంలో బాత్ టబ్ లో పడుకొని బికినీతో ఫోటోలకు ఫోజ్ ఇచ్చింది. బాత్ టబ్ లో ఉండి ఫోటోలకు ఫోజు ఇవ్వడం అంటే మామూలు విషయం కాదు.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com